
## నేడు 'రైతు నేస్తం'కు రండి

**శామీర్‌పేట, జూలై 21, ప్రభాతవార్త :** శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల రైతువేదికల్లో మంగళవారం ఉదయం 10గంటలకు రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్) కార్యక్రమాలు జరుగనున్నట్లు రైతులు పాల్గొనాలని సంబంధిత వ్యవసాయ అధికారులు కోరారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా సమీపంలోని రైతువేదికలో ఉదయం 10 గంటలకు రైతు నేస్తం కార్యక్రమం జరుగుతుందని గ్రామాల రైతులు పాల్గొనాలని సంబంధిత వ్యవసాయ అధికారులు కోరారు.

## కొత్త రేషన్‌కార్డుల పంపిణీని జయప్రదం చేయండి

**శామీర్‌పేట, జూలై 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన రేషన్‌కార్డుల పంపిణీకి ఈనెల 22న శ్రీకారం చుట్టనున్నారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని గ్రామాల వారికి, తూంకుంట మున్సిపాల్టీలోని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు, మేడ్చల్‌లో పంపిణీ చేయనున్నారు. మేడ్చల్ మండలంలోని అత్వెల్లి జిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అధికారులు తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త

## వానలు కురవాలని..

### రేపు మహా రుద్రాభిషేకం

**చౌడపూర్, జులై 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మందిపాల్ గ్రామం ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో 23వ తేదీ బుధవారం నాడు లోక కళ్యాణార్థం ఆషాఢ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు మఠం రాజశేఖర్ తెలిపారు. వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని లోక కళ్యాణార్థం ఆలయంలో గణపతి, వీరభద్ర, నందీశ్వర, భ్రమరాంబ సహిత ఓంకారేశ్వర స్వామికి మహా రుద్రాభిషేకం మహా రుద్రాభిషేకం కార్యక్రమాలు ఉంటాయని, వక్తలు సనాతన ధర్మ రక్షణ పై ప్రధాన కార్యక్రమాలు ఉంటాయని అర్చకులు తెలిపారు. ప్రత్యేక పూజల్లో భక్తులు, రైతులు పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాలను రాష్ట్ర జంగమ సమాజం, అర్చక పురోహితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అర్చకులు తెలిపారు.

# శివారు ఉసూరు



వికారాబాద్ మున్సిపల్ కార్యాలయం



మున్సిపాలిటీలో విలీనమైన ధన్నారం గ్రామం

**- చివరి గ్రామాలపై శీత కన్ను..**

**-పేరుకే మున్సిపాలిటీ..సౌకర్యాల్లో పల్లెను తలపిస్తున్న వైనం..**

**-విలీన గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలంటున్న కాలనీ వాసులు**

**వికారాబాద్, జులై 21, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోనే వికారాబాద్ మున్సిపాలిటీ ఓ ప్రత్యేక స్థానం ఉంది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా 2021 సంవత్సరంలో దక్షిణ భారత దేశంలో 16వ ర్యాంకు సాదించగా..రాష్ట్రంలో 4వ ర్యాంకును వికారాబాద్ మున్సిపాలిటీ కైవసం చేసుకుంది. దీంతో అన్ని మున్సిపాలిటీల దృష్టి వికారాబాద్ మున్సిపాలిటీపై పడింది. దానికి తోడు జిల్లా కేంద్రం కావడంతో అన్ని శాఖల అధికారుల దృష్టి వికారాబాద్ మున్సిపాలిటీ పైనే ఉంటుంది. ఆ తరహాలోనే దినదినాభివృద్ధి చెందుతున్నప్పటికీ విలీన గ్రామాలైన శివారు కాలనీలపై శీత కన్ను ప్రదర్శిస్తుందనే ఆరోపణలు ఆయా కాలనీ వాసుల నుంచి వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీకి వచ్చే నిధులు సైతం సమస్య ప్రాతిపధికన కెటాయించకుండా అభివృద్ధి ఉన్న చోటనే నిధులు కెటాయించడం వల్ల విలీన గ్రామాల్లోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. ఇప్పటికీ విలీన గ్రామాల్లో తాగునీటి సమస్య, మురుగునీటి సమస్య, అంతర్గత రోడ్ల సమస్యలతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు మాత్రం ఈ కాలనీల్లోని సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అంధకారంలో కాలనీలు**

వికారాబాద్ పట్టణ సోయగం రాత్రి సమయంలో ఎంతో కనువింపుగా అనిపిస్తుంది. ఎన్నెపల్లి నుంచి ఆలంపల్లి వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు త్రివర్ణ పతాకం రంగులో వీధి దీపాలు ప్రతినిత్యం వెలుగుతుంటాయి. ఆ మార్గం గుండా వెళ్ళే వాహనదారులకు ఈ విద్యుత్ దీపాలు ఎంతో కనువింపుగా అగుపిస్తాయి. పట్టణ శివారు కాలనీలైన కొంపల్లి, గిరిగెట్‌పల్లి, జాంబపూర్‌తాండ, కొట్టంగుట్ట తాండ, ధన్నారం, బూర్గుపల్లి, మద్గుల్‌చిట్టంపల్లి, గుడుపల్లి కాలనీలకు రాత్రి సమయంలో వెళ్ళాలంటేనే అంధకారం నెలకొంటుంది. పేరుకు మున్సిపాలిటీలోని కాలనీలు అయినప్పటికీ ఇప్పటికీ పల్లెలనే తలపిస్తున్నాయని ఆయా కాలనీ వాసులు వాపోతున్నారు. మున్సిపాలిటీలో విలీనం అయినప్పటికీ విలీన గ్రామాలపై మున్సిపల్ అధికారులు వివక్షే చూపుతున్నారని పలు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

**నిధుల కెటాయింపులో విలీన గ్రామాలపై వివక్షే...**

గతంలో వికారాబాద్ మున్సిపాలిటీలో 28 వార్డులు ఉండగా గడిచిన మున్సిపల్ పాలకవర్గ ఎన్నికల సమయంలో వార్డుల పునర్విభజన చేసి 34 వార్డులకు పెంచారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని గిరిగెట్‌పల్లి, ధన్నారం, బూర్గుపల్లి, మద్గుల్‌చిట్టంపల్లి, గుడుపల్లి, కొంపల్లి గ్రామాలను వికారాబాద్ మున్సిపాలిటీలో విలీనం చేశారు. అప్పట్లో ఉపాధి కూలీలు విలీనాన్ని వ్యతిరేకించినా వారి గోడు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఉపాధి కూలీ పని కోల్పోయినప్పటికీ మున్సిపాలిటీలో కలిస్తే మెరుగైన మిగతా 4లో

# తాళిని గేలి చేసి..



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్పీ బాలకృష్ణారెడ్డి

### వేరొకరితో అక్రమ సంబంధం

### అడ్డొస్తున్నాడని భర్తను హతమార్చిన భార్య

### మల్కాపూర్‌లో కలకలం.. పోలీసుల అదుపులో నిందితులు

**తాండూరు, జూలై 21, ప్రభాతవార్త:** తన వ్యవహారాలకు అడ్డు వస్తున్నాడని తాళి కట్టిన భర్తను తన భార్య హత్య చేసింది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో కలకలం రేగింది. మృతుడి తల్లి, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాపూర్ గ్రామానికి చెందిన రెడ్డిపల్లి వెంకటేష్(32)కు పదేళ్ల క్రితం తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన జయశ్రీతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వెంకటేష్ నాపరాతి గనుల్లో కార్మికుడుగా పనిచేస్తున్నాడు. అయితే, భార్య భర్తల మద్య తరుచు గొడవలు జరుగుతుండేవి. భర్య జయశ్రీ గత మూడేళ్ల క్రితం వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకొని వెళ్లపోయిందని గ్రామస్తులు తెలిపారు. పిల్లల కోసం తిరిగి రావడంతో వెంకటేష్ మందలించి ఇంట్లోకి రానిచ్చాడని అన్నారు. కొన్నాళ్లు భార్య, భర్తలు బాగేనా ఉన్నారు.. జయశ్రీతో పాటు ఆమె తండ్రి పందరి కూడా వారివద్దే ఉంటున్నాడు. అయితే, తన భార్య జయశ్రీ ప్రవర్తనలో మార్పు రాకుండా ఇతరులతో మాట్లాడుతుందని అనుమానంతో మరోసారి భర్త వెంకటేష్ అమెను హెచ్చరించారు. దీంతో తన వ్యవహారాలకు అడ్డువస్తున్నాడని, ఎలాగైనా తన భర్త అడ్డు తొలగించాలని భావించి.. ఆదివారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న వెంకటేష్‌ను, భార్య జయశ్రీ, ఆమె తండ్రి పండరిలు గొంతు నులిమి హత్య చేశారు. ఎవరికి అనుమానం రాకుండా సోమవారం తెల్లవారు జామున వెంకటేష్‌కు ఆరోగ్యం బాగాలేదని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అనుమానం వచ్చిన స్థానికులు ప్రశ్నించడంతో వెంకటేష్ మృతి చెందినట్లు తెలుసుకున్నారు. వెంటనే కరణ్‌కోట్ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని భార్య జయశ్రీ, ఆమె తండ్రి పండరిలను అదుపులోకి తీసుకున్నారు. తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సిఐ నగేష్‌లు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వివరాలపై ఆరాతీశారు. మృతుడి తల్లి అంజిలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సిఐ నగేష్ తెలిపారు.

# రెండవసారీ ఏకగ్రీవం

### అనుకూలించిన వ్యతిరేక పవనాలు

### కాంగ్రెస్ అధ్యక్షునిగా మేడిపల్లి వెంకటయ్య

**నవాబుపేట, జూలై 21, ప్రభాతవార్త :** ఎట్టకేలకు మేడిపల్లి వెంకటయ్యను రెండవసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పీఠం దక్కింది. సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య, మండల వాసి సీనియర్ లీడర్ మాజీ ఎమ్మెల్సీ కొంపల్లి యాదవరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో మేడిపల్లి వెంకటయ్యలను రెండవ సారీ ఏకగ్రీవంగా మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ పదవి కోసం సామ వెంకట్‌రెడ్డి, కొండల్‌యాదవ్, ఇక్బాల్, శ్రీనివాస్, తదితరులు ఆశించారు. విశ్వప్రయత్నం చేశారు. అప్రయత్నంగానే మేడిపల్లి వెంకటయ్యను పదవి వరించింది. ఎమ్మెల్యే యాదయ్యపై పరోక్షయుద్ధం చేసిన వెంకటయ్యకు ఈ పదవి రావడావడానికీ వ్యతిరేక పవనాలు అనుకూలించాయని తెలుస్తోంది. యాదయ్య పట్ల వ్యతిరేకంగా వ్యవహరించిన ఇక్బాల్ పదవికోసం యాదయ్య భజన చేయడం ప్రారంభించారు. కలివిడిగా తిరిగారు. దీంతో అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరులకే అధ్యక్ష పీఠం దక్కుతోందని ఇక్బాల్ అభిమానులు భావించారు. ఇక్కడ కొన్ని అనివార్య కారణాతో ఇక్బాల్‌ను ప్రక్కన పెట్టారు. దీంతో సామ వెంకట్‌రెడ్డి పేరు ముందుకు వచ్చింది.

ఆయనకే పార్టీ పగ్గాలు అందుతాయని వెంకట్‌రెడ్డి అభిమానులు భావించారు. ప్రస్తుతం అధ్యక్షునిగా ఎన్నికైనా వెంకటయ్య సహితం వెంకట్‌రెడ్డికు మద్దతుగా నిలిచారు. పెద్దల సమాలోచనలతో సీన్ రివ్వర్స్ అయ్యింది. మరో ఆంశం ఏమిటంటే నియోజక వర్గం ఇంచార్జీ భీంభరత్ అనుచరులైనా వీరందరు పదవిని ఆశించారు. ఆయన ఎవరికి మద్దతు తెలిపారన్నది ప్రశ్నగా మిగిలింది. స్థానిక సమరం ముందు నాటకీయ పరిణామాల మధ్య పార్టీ పగ్గాలు మరోసారి వెంకటయ్యనే వరించడంలో అంతర్యం భోదపడనిదిగా మారింది. నిన్న మొన్నటి వరకు యాదయ్యపై విరుచుకుపడినా మేడిపల్లి వెంకటయ్య పట్ల ఎమ్మెల్యే యాదయ్య ఏవిధంగా వ్యవహరించనున్నారనేది కొందరికి మింగుడు పడని ఆంశంగా మారింది. విధివిలాపం ఏవిధంగా వ్యవహరించనుందో వేచిచూడాలి. ఈ కార్యక్రమంలో ఏఎంసి చర్మన్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చిట్టెపు మల్‌రెడ్డి, కందాద నాగిరెడ్డి, ఇక్బాల్, శ్రీనివాస్, ముకుంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

### రుణాల చెల్లింపుల్లో

# షాద్‌నగర్ ఫస్ట్

### మహిళా సంక్షేమమే లక్ష్యంగా పథకాల అమలు

### నేడు 3,418 మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై21 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో 3418 మహిళా సంఘాలకు గాను జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా రూ.3 కోట్ల 29 లక్షల విలువ గల రుణాలు, ప్రమాదబీమా చెక్కుల పంపిణీకి మహత్తర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలోని రోస్ గార్డెన్ జరిగే ఈ కార్యక్రమం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతి కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుందని, రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పెరటికోళ్ల పెంపకం, డెయిరీ యూనిట్, పిండి గిర్నీ, మూడు సీహెచ్‌సీలు, స్కూల్ యూనిఫామ్ ఇతర స్వయం ఉపాధి పథకాలతో ఆర్థికంగా భరోసా అందిస్తుందని వెల్లఇంచారు. నియోజకవర్గ పరిధిలో సోలార్ ప్లాంటు ఏర్పాటుకు స్థల పరిశీలన, బస్సుల నిర్వహణ, పెట్రోల్ బంక్, మండల స్థాయిలో గ్రూపులకు ఎంటర్‌ప్రైజెస్ తదితర వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేయిస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గంలోని 3418 సంఘాల రుణాలు సకాలంలో చెల్లించడంతో రూ.3.29 కోట్ల వడ్డీ ప్రభుత్వం తిరిగి చెల్లించనుందని అన్నారు. రుణాలు చెల్లించడంలో జిల్లా, రాష్ట్రంలో షాద్‌నగర్ ప్రత్యేకంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని, ఉచిత బస్సు, విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నదని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాము ఉపాధి పొందుతూ మిగతా వారికి పని కల్పించే స్థాయికి మహిళలు ఎదుగుతున్నారని వివరించారు. ప్రత్యేక ప్రణాళిక ప్రకారం మహిళా సంఘాలకు ఆర్థిక ప్రగతి లభించే విధంగా చూస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కొత్తూరు మండలంలోని 345 మహిళా సంఘాలకు గాను రూ.39 లక్షలు, చౌదరిగూడ మండలంలోని 46 సంఘాలకు రూ.47 లక్షలు, కొందుర్గు మండలంలో 382 మహిళా సంఘాలకు రూ.39.94 లక్షలు, నందిగామ మండలంలోని 472 సంఘాలకు రూ.44.55 లక్షల చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహిళా సంఘాల సభ్యులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు.

# చేసిన మంచిని ప్రజలకు చెప్పండి

### కార్యాకర్తలకు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పిలుపు

**చౌడపూర్, జులై 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పరిగి ఎమ్మెల్యే టి .రామ్మోహన్ రెడ్డి తెలిపారు.. సోమవారం చౌడపూర్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆయన పర్యటించి సిసి రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.. నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించారు .. మండల పరిధిలోని లింగంపల్లి వాల్య నాయక్ తండా, అడవి వెంకటాపూర్ , మందిపాల్ చౌడపూర్, మరిన్ని గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందేలా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేయాలని నాయకులకు సూచించారు.. చౌడపూర్ మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన పౌర పుస్తక పఠన కేంద్రాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.. విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతీ, యువకులు పుస్తకపఠన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, మండల ఉపాధ్యక్షుడు నరసింహ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ సలీం,వెంకటయ్య గౌడ్, శివరాం నాయక్, శేఖర్, శివకుమార్, యాదయ్య, రాము, మణికంఠ, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

# గరుడాద్రి క్షేత్రం బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

### 24 నుంచి గోదారంగనాయకస్వామి ఆలయ ఉత్సవాలు

### 28న కళ్యాణం, 29న విమాన రథోత్సవం

**ఘట్‌కేసర్, జూలై 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత మన్నార్ రంగనాయకస్వామి దేవస్థానంలో ఈనెల 24నుంచి 31 వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ప్రతియేటా శ్రావణమాసంలో ఇక్కడ స్వామి, అమ్మవార్ల ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తుండగా ఈయేడు కూడా ఆలయంలో ధర్మకర్తలు తగిన ఏర్పాట్లు చేశారు. గరుడాద్రిక్షేత్రంగా పిలువబడుతున్న ఈ ప్రాచీన ఆలయంలో ఈనెల 24న శ్రావణ అమవాస్య రోజు ప్రారంభయ్యే బ్రహ్మోత్సవాలు 31వ తేది వరకు జరుగనున్నాయి. గురువారం విష్వక్సేనారాధాన, పుణ్యాహవాచనం, ఋుత్విక్‌వరణము, కౌతుక బంధనము, మృత్సంగ్రహణం, అంకురార్పణ, 25న నిత్యవిధి, ధ్వజారోహణం, బేరిపూజ దేవతాహ్వానము, 26న నిత్యవిధి, శేషవాహనసేవ, హనుమంత వాహనసేవ, 27న నిత్యవిధి, అశ్వవాహన సేవ, సాయంత్రం గజవాహన సేవ, 28న గరుడసేవ, గోదాదేవి తిరునక్షత్రం, ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మహోత్సవం, 29న నిత్యవిధి, సాయంత్రం 7 గంటలకు స్వామి దివ్య విమాన రథోత్సవం, 30న నిత్యవిధి, మహాపూర్ణాహుతి, దేవతోద్వాపన, ద్వాదశారాధన, శ్రీపుష్పయాగం, సాయంత్రం గాంధోళీ ఉత్సవం, చక్రతీర్థం, 31న నిత్యవిధి, స్వామివారి ఘటాభిషేకం, మహదాశీర్వచనం తదితర పూజలు జరుగుతాయని నిత్యభక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని తిరువడందం పోరెత్తి వంశపారంపర్య ధర్మకర్తలు లక్ష్మణాచార్యులు, శేషాచార్యులు, పార్థసారథి, వెంకటాచార్యులు, వేణుగోపాలాచార్యులు, రఘునాధాచార్యులు, పురుషోత్తమాచార్యులు కోరారు.





అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

## వైభవంగా కాళికాదేవి జాతర

**తాండూరు, జూలై 21, ప్రభాతవార్త:** తాండూరు పట్టణంలోని శ్రీకాళికాదేవి జాతర ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాలలో భాగంగా ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం రెండో రోజు అమ్మవారి పల్లకి సేవ ఊరెగింపు నిర్వహించారు. పట్టణ పురవీధుల్లో అమ్మవారి ఉత్సవ ఊరెగింపు అంగరంగ వైభవంగా కొనసాగింది. ఊరెగింపులో పెద్ద ఎత్తున భక్తులు, యువకులు పాల్గొన్నారు. మరోవైపు స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి అమ్మవారి జాతర ఉత్సవాల సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లకి సేవలో పాల్గొన్నారు. అమ్మవారి కృపతో తాండూరు ప్రాంత ప్రజలపై ఎల్లవేళల ఉండాలని, ఆయుఆరోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటి చైర్మన్ పి.బస్వరాజ్, ఆలయ కమిటి ప్రతినిధులు నేతలు ఉన్నారు.




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతన్న కలెక్టర్

## వర్షాల నేపథ్యలో అప్రమత్తం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 21, ప్రభాతవార్త :** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో అప్రమత్తంగా ఉన్నామని, ముందస్తు చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చేస్తున్నామని చెప్పామన్నారు. క్షేత్రస్థాయిలో మండల అధికారులు పర్యటించి సమస్యలు పరిష్కరించటానికి ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రతి రోజు కార్యచరణ సిద్దం చేసుకుని పరిశీలించి పూర్తి రిపోర్టును ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ప్రతి ఎరువుల షాపుల వద్ద స్టాక్ డిస్‌ప్లే చేసేలా చూస్తామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరి ప్రియ, డిఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, సిపిఓ శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, పలువురు జిల్లా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కలాన్ని కరవాలం చేసి ప్రజల పక్షాన పోరాడిన దాశరథి



ప్రసంగిస్తున్న హాస్యావధాని డాక్టర్ శంకరనారాయణ

**చిక్కడపల్లి, జూలై 21 ప్రభాతవార్త:** నా తెలంగాణ కోటి రతనాల వీణ అని తన కవుతాధారలతో ప్రజల పక్షాన నిలిచి నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దాశరథి కృష్ణమాచార్య సాహిత్య చరిత్రలో శాశ్వతంగా వుంటారు అని హాస్యావధాని డాక్టర్ శంకరనారాయణ అన్నారు. సోమవారం ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన దాశరథి సంస్మరణ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శంకర నారాయణ మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్య తెలంగాణ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తి కలిగించేరు అని చెప్పారు. నిజాం వ్యతిరేకంగా పోరాడినా సినీ పాటలు రాసినా అయన మానవీయ కోణం కనిపిస్తుందని వివ రించారు. రాజాశ్రయం కోరకుండా నిజాం ను ధిక్కరించి నిలిచిన దాశరథి శాశ్వతం గా నిలిచి వుంటారు అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావు, కళాపోషకులు వడ్లకొండ వెంకటరావు, సీనియర్ పాత్రికేయులు చింతల లక్ష్మీశాంతి తదితరులు పాల్గొన్నారు.

### గాయని భూదేవికి ఉప్పులూరి మల్లికార్జున శర్మ పురస్కారం



గాయని భూదేవికి ఉప్పులూరి మల్లికార్జున శర్మ పురస్కారం ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి జూలై 21 ప్రభాతవార్త:** కళారాధకుడు, గాంధేయవాది, నిరాడంబర రాజకీయ వేత్త ఉప్పులూరి మల్లికార్జునశర్మ ఆ రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మద్య విమోచన ప్రచార కమిటీ అధ్యక్షుడుగా ఉంటూ ఎనలేని సేవలు అందించారని రాజ్యసభపూర్వసభ్యుడు వీ. హనుమంతరావు అన్నారు. సోమవారం జానకి మల్లికార్జున చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభప్రధాన వేదికలో కళాపిపాసి, రవీంద్ర భారతి పూర్వ కార్యదర్శి డాక్టర్ ఉప్పులూరి మల్లికార్జున శర్మ 87వ జయంతి సందర్భంగా గాయని భూదేవికి ఉప్పులూరి మల్లికార్జున శర్మ స్మారక పురస్కార ప్రదానోత్సవ సభను నిర్వహిచారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన హనుమంతరావు నిర్వాహక సంస్థ పక్షాన గాయని భూదేవి ఘనంగా సత్కరించి, ఉప్పులూరి మల్లికార్జున శర్మ స్మారక పురస్కారం ప్రదానం చేశారు. ఈ సభలో గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి, విశ్రాంత పోలీస్ ఉన్నతాధికారి డాక్టర్ సీ. ఎన్. గోపీనాథ్ రెడ్డి, డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్, లవంగిశర్మ, బీ.సాయి వీరంతా గాయని భూదేవి గాన ప్రతిభను కొనియాడుతూ మాట్లాడారు. ఉప్పులూరి శ్రీనివాస్, కందుకూరి సత్యవతి, మల్లెల వసుంధర, పాల్గొన్నారు.

### 26న గోవాలో డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డ్సు-2025 ప్రధానోత్సవం



లోగోను ఆవిష్కరిస్తున్న సముద్రాల వేణుగోపాలాచారి

**సైఫాబాద్, జూలై 21 ప్రభాతవార్త:** రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ ఆధ్వర్యంలో ప్రముఖ నిష్ణాతులైన వారిని గుర్తించి 'డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డ్సు-2025' ప్రదానం చేయడం అభినందనీయమని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి చెప్పారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన లోగోను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అన్ని రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులకు అవార్డ్సు అందజేయడం గొప్ప అవకాశమని, ఈ అవకాశం అందరికి లభించదన్నారు. సంస్థ డైరెక్టర్ హారిక, చీఫ్ దిలీప్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన గోవాలో ఈ అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుందని, ముఖ్యఅతిధులుగా రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిషప్ ఆనంద్కుమార్, డా.అబ్రహం, లావణ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### వచ్చే ఎన్నికల్లో ఆర్పిఐ పోటీ చేస్తుంది : పద్మారావు



పార్టీలో చేరిన వారిని సత్కరిస్తున్న టి.పద్మారావు

**సైఫాబాద్, జూలై 21 ప్రభాతవార్త:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అన్ని ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని, అభ్యర్థులను రంగంలోకి దించుతుందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పిఐ-ఎ) ఎపి, తెలంగాణ రాష్ట్రాల చీఫ్ కో-ఆర్డినేటర్ టి.పద్మారావు తెలిపారు. ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం తమ పార్టీ ముందుకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పలువురు రిటైర్డ్ అధికారులు జె.చంద్రరావు, జి.మరియన్న, జె.చంద్రశేఖర్ తదితరులు ఆర్పిఐలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ పార్టీ కార్యకర్తలు రెండు తెలుగు రాష్ట్రాలలో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టారని, ఆనేక మంది అంబేద్కర్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని ఖచ్చింతగా అమలు చేయాలని, దళితులు, పేదలకు సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని మార్చాలని ఎవరైన ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్కుమార్, కార్యదర్శి దాసరి ప్రభు పాల్గొన్నారు.



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో భక్తి,శ్రద్దలతో అమ్మవారికి బోనం సమర్పించేందుకు వెళ్తున్న చిన్నారి దృశ్యం

## మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ : వేణుగోపాలాచారి

**రవీంద్రభారతి, జూలై 21 ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీక బోనాల పండుగని, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఆషాడమాసంలో, మిగతా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో శ్రావణమాసంలో ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం అలనాటి నుండి ఆనవాయితీగా వస్తుందన్న కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి వీటిని కాపాడుకుంటూ ముందుతరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. సుప్రసిద్ధమైన ఈ బోనాల పండుగను జాతీయ అంతర్జాతీయంగా ఉన్న తెలుగు వారు ఆనందోత్సాహాలను జరుపుకుంటారని గుర్తుచేశారు. బోనాల ప్రాముఖ్యతను, నాట్యగురువులు నేర్పిన రకకాల విన్యాసాలను చాటిచెప్పాలన్న లక్ష్యంతో సంస్థ తెలంగాణ బోనాల జాతరను నిర్వహించడం హర్షదాయకమని కె.వి.రమణారావు, లలితరావులను అభినందించారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ ఆషాడమాస బోనాల వేడుకలను పురస్కరించుకొని సంస్థ అధ్యక్ష కార్యదర్శులు లయన్ లలితారావు, లయన్ కె.వి.రమణారావు నేతృత్వంలో కళాకారుల ఆట పాటల ధూంధాంతో హోరెత్తిన బోనాల జాతరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మాజీమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి విశిష్ట అతిథులు రాగిణి, స్వప్న తదితరులతో కలిసి ఈనాటి బోనాల జాతర ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారుల సంగీత నాట్య గురువులు 21మందిని ఘనంగా సత్కరించి కళాకారులకు జ్ఞాపికలు అందజేసి ఎంతగానో అభినందించారు.



గురువులను సత్కరిస్తున్న వేణుగోపాలాచారి, రమణారావు, లలితారావు తదితర అతిథులు

# కార్వాన్లో ముగిసిన బోనాల ఉత్సవాలు

**- భవిష్యవాణి వినిపించిన సుశీలమ్మ -పూజల పట్ల సంతృప్తి చెందని అమ్మవారు**

**మెహిదీపట్నం, జూలై 21, ప్రభాతవార్త :** ఆషాడమాస బోనాల ఉత్సవాలు కార్వాన్ లో ఆద్యాంతం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక భక్తులు అమ్మవార్లకు బోనాలు, నైవేద్యాలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. చల్లంగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని కార్వాన్ దర్బార్ మైసమ్మ మహంకాళి దేవి అమ్మవార్లకు సోమవారం బలిగంప, రంగం గావు కార్యక్రమాలతో పాటు తొట్టెల నిమజ్జనం, అమ్మవారి పలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు బలిగంప, గావు కార్యక్రమాలు నిర్వహించారు. భవిష్యవాణి అనంతరం కార్వాన్ పరిసర ప్రాంతాల నుండి అమ్మవారి ఫలహార బండ్లు బ్యాండ్ మేళాలతో యువకుల కేరింతల నడుమ ఉత్సాహంతో ముగిసాయి.

**భవిష్యవాన్ని వినిపించిన సుశీలమ్మ.**

కార్వాన్ దర్బార్ మైసమ్మ దేవాలయ ప్రాంగణం వద్ద సుశీలమ్మ భవిష్యవాణి వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...తమకు మరో ఐదు వారాలపాటు మహిళలు పచ్చని చీరలు, గాజులు ధరించి బెల్లం పప్పు నైవేద్యం సమర్పించి సాకలు పోసి పూజలు నిర్వహించాలన్నారు. వర్షాలు సకాలంలో కురవని, కొన్ని ఇబ్బందులు తప్పవని, ఆలయ పవిత్రతను కాపాడాలని సుశీలమ్మ రంగంలో వినిపించింది.

# మహిళలు, పేదలకు అండగా 'అపూర్వ' సేవలు

**-బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీ పద్మజ**

**చిక్కడపల్లి జూలై 21 ప్రభాతవార్త:** మహిళల సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని, బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి, అపూర్వ మహిళా శిశు సంక్షేమ సంస్థ అధినేత్రి లక్ష్మీ పద్మజ అన్నారు. సోమవారం గాంధీనగర్లో బాలికలకు, పిల్లలకు అహార పదార్థాలు, దుస్తులతో పాటు ఇతర అవసరమైన వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీపద్మజ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు సంబంధించిన అంతర్గత గృహ హింస, పని ప్రదేశాలలో లైంగిక వేదింపులు వంటి వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన న్యాయసలహాలు, సూచనలు, చర్యలకు సంబంధించి విపులంగా చర్చించడంతో పాటు చట్టపరమైన పరిష్కారాలను అడిగి తెలుసుకుని సలహాలను అందిస్తున్నామన్నారు. ఆయా సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే సంకల్పంతో అన్ని ప్రాంతాలలో పర్యటిస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు తోడుగా నిరుపేదలకు, దివ్యాంగులకు, చిన్నారులకు, మహిళలకు ఆసరాగా గత కొన్ని దశాబ్దాల నుంచి పెద్ద ఎత్తున సేవాకార్యక్ర మాలు నిర్వహిస్తున్నామన్నారు.



మహిళలకు నూతన వస్త్రాలను అందిస్తున్న బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి, అపూర్వ మహిళా శిశు సంక్షేమ సంస్థ అధినేత్రి లక్ష్మీ పద్మజ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ మహిళా ఉద్యోగులకు ఆహారం, నూతన వస్త్రాలను అందించామని, తమ సంస్థ ఆధ్వర్యంలో తరుచూ అన్నదానాలు, వస్త్ర, విద్యాదానాలు నిర్వహిస్తూ ఆపన్నులకు తలలో నాలుకలా నిలుస్తున్నామని, కొంతమంది దాతలు కూడా తమకు సహకరిస్తున్నారన్నారు.

# దాడి యత్నించిన దుండగులను శిక్షించాలి : ఆనంద్ బాబు

**కంటోన్మెంట్,జూలై 20 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీగణేష్ వాహనంపై ఓయు పిఎస్ పరిధిలో గుర్తు తెలియని దుండగులు దాడి చేయడం సరైంది కాదని,దాడి చేసిన దుండగులపై కఠినంగా శిక్షించాలని బోయిన్పల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు గౌడ్,వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్ దేవుడు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్లు డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి ఉస్మానియా యూనివర్సిటీ సమీపంలోని మాణికేశ్వర్ నగర్లో జరిగే బోనాల వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తుండగా ఓయు పిఎస్ సమీపంలో 30 మంది దుండగులు ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకొని కారు అద్దాలు పగులగొట్టేందుకు యత్నించి భయబ్రాంతులకు గురి చేశారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ వాహనంపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శ్రీగణేష్ను పరామర్శిస్తున్న జంపనప్రతాప్, మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, వైస్.చైర్మన్ దేవుడు

# సుప్రీం బ్రాండ్ను అనుకరిస్తున్న నకిలీ కంపెనీ బహిర్గతం

**నకిలీ ట్యాంకులు, సామగ్రి స్వాధీనం చేసుకోమని కోర్టు ఆదేశం**

**పేట్ బషీరాబాద్, జూలై 21, ప్రభాతవార్త**

30 సంవత్సరాలకు పైగా నీటి నిల్వ ట్యాంకులు, సంబంధిత ఉత్పత్తుల తయారీలో నమ్మకమైన బ్రాండ్గా నిలిచిన సుప్రీం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, తమ బ్రాండ్ గుర్తింపును అనుకరిస్తూ నకిలీ ఉత్పత్తులను విక్రయిస్తున్న హైదరాబాద్కు చెందిన జై ధనలక్ష్మి కంపెనీపై నిర్ణయాత్మక చట్టపరమైన చర్య తీసుకుంది. ఈ మేరకు సుప్రీమో బ్రాండ్ పేరుతో నకిలీ ట్యాంకులను మార్కెట్లో విక్రయిస్తున్న ఈ కంపెనీ, సుప్రీం ఇండియా ట్రేడ్మార్క్, కాపీరైట్ను ఉల్లంఘించిందని తేలింది. సుప్రీం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్కు కస్టమర్ల నుండి సుప్రీమో బ్రాండ్తో నకిలీ ట్యాంకులు విక్రయిస్తున్నట్లు అనేక ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. ఫిర్యాదులను సీరియస్గా పరిగణించిన సుప్రీం ఇండియా, ఢిల్లీ కమర్షియల్ కోర్టులో కేసు దాఖలు చేసింది. నవ్కార్ అసోసియేట్స్కు చెందిన న్యాయవాదులు నమ్రతా జైన్, విజయ్ సోని, కృష్ణమణి తివారీల బృందం కోర్టు నుండి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, తాజా కోర్టు ఆదేశాల మేరకు, హైదరాబాద్లోని మల్కాజ్గిరిలో జై ధనలక్ష్మి ఫ్యాక్టరీపై స్థానిక కమిషనర్ దాడి చేయడానికి ఆదేశాలు జారీ అయ్యాయి. జూలై 21, 2025న, హైదరాబాద్ పోలీసుల సహకారంతో నవ్కార్ అసోసియేట్స్ బృందం రెండోసారి ఫ్యాక్టరీపై దాడి చేసి, మరిన్ని నకిలీ ట్యాంకులు, బ్రాండింగ్ మెటీరియల్స్ను జప్తు చేసింది. ఈ క్రమంలో ఫ్యాక్టరీని సీల్ చేయడంతో పాటు, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, ఈ చట్టపరమైన విజయం, కంపెనీ బ్రాండ్ గుర్తింపు, కస్టమర్ల నమ్మకాన్ని కాపాడుకునేందుకు దాని నిబద్ధతను మరింత బలపరిచిందని సుప్రీం ఇండియా పేర్కొంది. ఈ సందర్భంగా సుప్రీం ఇండియా తన కస్టమర్లను, రిజిస్టర్డ్ లోగో, ట్రేడ్ మార్క్ అసలైన ప్యాకేజింగ్తో వచ్చే నిజమైన సుప్రీం ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలని కోరింది.



నకిలీ ఉత్పత్తులను విక్రయిస్తున్న వారిని అరెస్ట్ చేసిన పోలీసులు

## భద్రతా సిబ్బందిని పెంచుకోవడానికి ఎమ్మెల్యే డ్రామా : మన్నె క్రిషాంక్

**కంటోన్మెంట్,జూలై 21 ప్రభాతవార్త:** గ్రేటర్లోని అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేకు రక్షణ లేక పోతే సామాన్య ప్రజలకు ఎలా రక్షణ ఉంటుందని బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిషాంక్ తెలిపారు. సోమవారం పికెట్లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 ఆదివారం రాత్రి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్పై దాడి చేసిన వారిపై ఎందుకు కేసునమోదు చేయలేదని ప్రశ్నించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేకు మరింత భద్రతా సిబ్బందిని పెంచుకోవడానికి డ్రామా అడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే పై 50 మంది దుండగులు దాడి చేశారని ఫిర్యాదు చేస్తే పోలీసులు 6 మందిని అరెస్టు చేశారని, తమ సొంత పార్టీ నాయకులు ఓ రౌడీ షీటర్తో ప్రాణ భయం ఉందని నార్త్ జోన్ డిసిపికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే వారి పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యేపై దాడి చేశారని డ్రామా ఆడుతున్నారని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ మీడియా కన్వీనర్ మన్నె క్రిషాంక్ తదితరులు

# సమాజ సేవలో బాపూజీ పాత్ర అమోఘం : సీతారాం ధూళిపాళ

**నార్సింగి, జూలై 20 ప్రభాతవార్త :** సమాజ సేవలో బాపూజీ పాత్ర అమోఘమైందని మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. సోమవారం మణికొండలో ఉంటున్న కేంద్ర ప్రభుత్వ సహకార శాఖ మాజీ డైరెక్టర్, విఆర్4యు ఎన్జీఓ స్థాపక అధ్యక్షులు బత్తుల బాపూజీని బిఆర్ఎస్ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీలో కొన్నేళ్ల నుంచి విఆర్4యు సంస్థ వేదికగా బాపూజీ అందిస్తున్న సేవలు అందరికి స్ఫూర్తినిస్తున్నాయన్నారు. ఈ సమాజం మనకేమిచ్చింది అని కాకుండా ఈ సమాజానికి మనం ఏమైనా చేయాలన్న సంకల్పంతో విఆర్4యు సంస్థను స్థాపించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింప చేశారని తెలిపారు. అలాగే వేసవి కాలంలో ప్రజలు అత్యధికంగా ఉండే బస్టాపుల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేసి, చల్లటి మంచి నీటితో పాటు, మజ్జిగను కూడా అందజేశారని తెలిపారు. తీసుకోవడంలో కన్నా ఇవ్వడంలోనే అధికమైన సంతృప్తి లభిస్తుందని బాపూజీ చెబుతారన్నారు. ఇతర ప్రాణుల కోసమే ప్రకృతిలోని చెట్లు పుష్పాలు, ఫలాలు ఇస్తాయని, నదులు వేల కిలోమీటర్ల దూరం పారుతాయని, ఈ ప్రకృతిని చూసి విచక్షణను పొందిన మనుషులం స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఇవ్వడమే ప్రకృతి లక్షణమని, ఆర్థికంగా స్థిరపడ్డ ప్రతీ ఒక్కరూ సమాజ సేవ చేసేందుకు ముందుకు వచ్చేలా బాపూజీ కృషి చేస్తున్నారన్నారు. బాపూజీని కలిసిన వారిలో అధికార ప్రతినిధి బొమ్మ ఉపేంద్రనాథ్రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు షేక్ ఆరిఫ్లు తదితరులు ఉన్నారు.



మణికొండలో కేంద్ర ప్రభుత్వ సహకార శాఖ మాజీ డైరెక్టర్ బత్తుల బాపూజీని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ. తదితరులు.

# ఆరు దశాబ్దాల కళను అభివృద్ధితో సాధిస్తాం

**-ఇందిరా గాంధీ కోఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ నూతన అధ్యక్షుడు జయప్రకాష్**
**-వెల్లడించిన జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగేశ్వరరావు**

**అత్తాపూర్ జూలై21,ప్రభాతవార్త :** ఆరు దశాబ్ధాలుగా సభ్యులు ఊహించిన విధంగా అభివృద్ధి చెందని ఇందిరా గాంధీ సొసైటీని అద్భుతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ముందుకువెళతామని ఇందిరా గాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ నూతన అధ్యక్షుడు సంకూరి జయప్రకాష్ స్పష్టం చేశారు. గ్రేటర్ మహానగరంలో ఉండి అంతర్జాతీయ విమానశ్రయానికి కూత వేటులో ఉన్న తమ హౌజింగ్ సొసైటీలో మౌలిక సదుపాయాల కల్పనకు నూతన పాలకవర్గంతో కలిసి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈనెల 19వ తేదీన సొసైటీకి నిర్వహించిన ఎన్నికల్లో నూతన పాలకవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, రంగారెడ్డి జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి. నాగేశ్వరరావు సోమవారం వెల్లడించారు. అధ్యక్షుడిగా సంకూరి జయప్రకాష్, ఉపాధ్యక్షుడుగా కె. ఎల్లప్ప, కార్యదర్శిగా మల్లెల శ్రీనివాస్ రెడ్డి , కోశాధికారిగా బి. ఫణికుమార్, పాలకవర్గ సభ్యులుగా వి. లలిత, జి. సురేష్, వి. రమేష్, బి.శ్రీనివాస్ గౌడ్, ఎం.ప్రభాకర్రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు సంకూరి జయప్రకాష్ మాట్లాడుతూ 1964లో ఏర్పడిన ఇందిరా గాంధీ కోఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సుమారు 200 ఎకరాల స్థలంలో నివాస యోగ్య ఔట్ సిద్ధం చేయగా, 803 మంది తమ సొసైటీలో ప్లాట్లు కలిగి ఉన్నారని తెలిపారు. నేటికి రహదారులు, డ్రైనేజీ పైప్లైన్లు, మంచినీటి సరఫరా వంటి కనీస మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. కొత్త పాలకవర్గంతో కలసి ఆరు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న అభివృద్ధి కళను సాధించి తీరుతామన్నారు. ఇందిరా గాంధీ సొసైటీలోకి రావడానికి ప్రధాన రోడ్డుమార్గం లేకపోవడం ఇబ్బందికరంగా ఉందని, రవి ఫుడ్స్ వైపు నుంచి ప్రధాన లింక్ రోడ్డును త్వరలోనే అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. పార్కు స్థలాలను ఆహ్లాదభరితంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. సొసైటీ ఆవరణలో ఆలయం అభివృద్ధి. పాఠశాలను అందుబాటులోకి తీసుకురావడానికి పాలకవర్గ సహకారంతో కృషి చేస్తామనని జయ ప్రకాష్ చెప్పారు.

## 26వ ఏ.వి.సావిత్రి లలిత సంగీత పోటీల దరఖాస్తులకు ఆహ్వానం

**చిక్కడపల్లి జూలై 21 ప్రభాతవార్త:** ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్య నాటక సమితి ఆధ్వర్యములో 26వ ఎ.వి. సావిత్రి స్మారక లలిత సంగీత పోటీలను ఆగస్టు నెలలో నిర్వహించనున్నట్లు నిర్వాహక సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, కార్యదర్శి ఆర్.ఎన్. సుధారాణిలు తెలియజేసారు. జంటనగరాలకు చెందిన యువ గాయనీ గాయకులు ఈ పోటీలలో పాల్గొనవచ్చునీ, వయస్సు ఆధారంగా పోటీదారులకు సీనియర్ ( 17 నుంచి 23 సంవత్సరాలు ) జూనియర్ ( 13 నుంచి 16 సంవత్సరాలు), సబ్జూనియర్ ( 8 నుంచి 12 సంవత్సరాలు) విభాగాలలో పోటీలను నిర్వహిస్తామన్నారు. సినిమా పాటలను అనుమతించరని, పోటీదారులు హిందీ లేదా తెలుగు భాషల్లో పాడవచ్చు. విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేస్తారు. దరఖాస్తు ఫారాలను వై.యం.సి.ఎ. కార్యాలయం , నారాయణగూడలో పొందవచ్చు. పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను ఆగస్టు 6వ తేదీ లోగా అందజేయాలని ఆర్. ఎన్. సుధారాణి తెలియజేసారు. ఇతర వివరాలకు 8919792216 ద్వారా సంప్రదించ వచ్చు.

### జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
### తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

**చిక్కడపల్లి, జూలై 21 ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వితీయ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, జర్నలిస్ట్ కుటుంబ పిల్లలకు ఉచిత విద్య, హెల్త్ కార్డులు, రాష్ట్రం వ్యాప్తంగా ఉచితంగా బస్సు పాస్, ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభ లో రాష్ట్రం కార్యనిర్వాహక కార్యదర్శి శ్యామ్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొరివి సతీష్, దుర్గం బాలు, జి రాము, రాఘవేందర్ యాదవ్, రామ కృష్ణారెడ్డి, నరసింహులు, కొలిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.


### చంద్రబాబునాయుడి పేరుపై టిడిపి నేతల ప్రత్యేక పూజలు



కట్టమైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన టీడీపీ నేతలు

**ముషీరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి గోత్ర నామాలతో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల సందర్భంగా సోమవారం లోయర్ట్యాంక్బండ్లోని కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో వికలాంగుల సంస్థ మాజీ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ పి.సాయిబాబా టీడీపీ నేతలతో కలసి అమ్మవారికి అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ఇరు రాష్ట్రాలు అభివృద్ధిపథంలో దూసుకువెళ్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లెల్ల కిషోర్, బాలరాజ్గౌడ్, ఎస్.ప్రకాష్, కిరణ్కుమార్, భానుప్రకాష్, బి.రాజు, సుక్రవేది, కృష్ణస్వామి పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేపై దాడి ఖండించిన ముప్పిడి గోపాల్



ఎమ్మెల్యే శ్రీగణేష్ను పరామర్శిస్తున్న ముప్పిడి గోపాల్

**కంటోన్మెంట్,జూలై 20 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్పై జరిగిన దాడిని బోయిన్పల్లి మార్కెట్ తొలి చైర్మన్ ముప్పిడిగోపాల్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయనను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మురళీ ముదిరాజ్, పాపారావ్, బాల క్రిష్ణారెడ్డి, దర్గరవి, అల్లాడి రవి, రాజశేఖర్, సాయిబాబా పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా పలహారపు బండ్ల ఊరేగింపు



పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ మమత సంతోష్గుప్త

**అఫ్జల్గంజ్,జూలై 21ప్రభాతవార్త:** ఆషాడ మాసం బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రిహన్మాన్టేకిడిలోని ఉమామహేశ్వరి,మహంకాళి జాత నిర్వాహకులు కాంగ్రెస్ యూత్ నాయకులుపి.అర్జున్యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారపుబండి ఊరేగింపులో మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్గుప్తలు విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.పలహారపు బండ ఊరేగింపు పురవీధుల్లో నిర్వహించారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### బోయిన్పల్లిలో ఘనంగా పలహార బండ్ల ఊరేగింపు



బోయిన్పల్లిలో పలహార బండి ఊరేగింపులో పాల్గొన్న జంపనప్రతాప్

**కంటోన్మెంట్,జూలై 20 ప్రభాతవార్త:** ఆషాడమాసం బోనాల జాతర మహోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రాత్రి బోయిన్పల్లిలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన పలహారం బండి,తొట్టెల ఊరేగింపు వేడుకల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిబాబా యాదవ్,బచ్చన రాజు,దామోదర్ గౌడ్, గిరి, శశి, అశోక్, యాదయ్య, అచ్చయ్య, వరప్రసాద్,మధు, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళా కాంగ్రెస్ ధర్నాలో పాల్గొన్న రమాదేవి



**అత్తాపూర్ జూలై21,ప్రభాతవార్త :** మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్టసభల్లో వెంటనే చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ కాంగ్రెస్ మహిళ నేత పుట్ట రమాదేవి డిమాండ్ చేశారు. తెలంగాణ మహిళా కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పుట్ట రమాదేవి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం వెంటనే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని, మహిళల ప్రాతినిధ్యం పెంచాలని కోరారు. "మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నేతలతో పాటు రాజేంద్రనగర్ మహిళ అధ్యక్షురాలు పుట్ట రమాదేవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల విలువచేసే వైరు బండిళ్లు దోచుకెళ్ళిన దుండగులు

**పేట్ బషీరాబాద్, జూలై 21, ప్రభాతవార్త**

స్టోర్ రూమ్లో నుంచి వైర్లు దోచుకెళ్లారని బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపి వివరాల ప్రకారం గాజులరామారం ఉషాముళ్ళపూడి కాలనీలో పెంటయ్య కుమారుడు బాబుగౌడ్ అపార్ట్మెంట్లో సూపర్వైజర్గా పని చేస్తున్నాడు. చింతల్ పద్మానగర్ ఫేజ్ 2లో అపార్ట్మెంట్లోని స్టోర్ రూములో దాచిపెట్టిన లక్ష రూపాయల విలువచేసే వైరు బెండలను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఈనెల 20వ తారీఖున దోచుకెళ్లారని, ఈనేల 21న బాధితుడు పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

